క్లుప్తంగా

మంత్రిని కలసిన ఏఎంసీ చైర్ పర్సన్



మంత్రి వనితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న విజయలక్ష్మి, సూరిబాబు దంపతులు

కొవ్వూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్‌గా ఇటీవలే నియమితులైన ఉప్పులూరి విజయలక్ష్మి సోమవారం రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితను మర్యాదపూర్వకంగా కలిశారు. కొవ్వూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రికి ఆమె పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. విజయలక్ష్మితో పాటు ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ (నారాయుడు), తోగుమ్మి ఉప సర్పంచ్ ఉప్పులూరి సూరిబాబు, ఉప్పులూరి రాజబాబు, మద్దిపాటి రామకృష్ణ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షుడిగా మారిశెట్టి



సత్యనారాయణకు నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్

నిడదవోలు రూరల్: జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని పందలపర్రు గ్రామానికి చెందిన మారిశెట్టి సత్యనారాయణ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్ చేతుల మీదుగా సత్యనారాయణ మంగళవారం పందలపర్రులో నియామక పత్రాన్ని అందుకున్నారు. బీసీలను చైతన్యవంతులను చేయడంతో పాటు జై గౌడ్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏడుకొండలు, వీర్రాజు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం

దేవరపల్లి: కార్తిక మాసంలోని చివరి రోజైన మంగళవారం దేవరపల్లి–గోపాలపురం రోడ్డులోని అభయాంజనేయస్వామి వారి ఆలయం వద్ద దాతలు తీగెల సత్తిరాజు, శ్రీనివాస్ కుటుంబ సభ్యుల తోడ్పాటుతో అన్నదానం చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు హాజరై, అన్నప్రసాదాన్ని స్వీకరించి, ఆంజనేయస్వామి ఆలయానికి విరాళాలు అందజేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ అన్న సమారాధన జరిగింది. కార్తిక మాసంలోని నాలుగు మంగళవారాలు ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు కుల గణనపై అవగాహన సదస్సు

కొవ్వూరు: కుల గణన సర్వేపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.సుశీల తెలిపారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కుల సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలు

సమ్మెకు దిగిన సిబ్బంది

దేవరపల్లి: అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెకు దిగడంతో మంగళవారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు మూతబడ్డాయి. వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ మొదలైనవి ఇవ్వాలనే డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె చేపట్టారు. దీంతో గోపాలపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని దేవరపల్లి, గోపాలపురం మండలాల్లోని 149 అంగన్‌వాడీ కేంద్రాలు మూతబడ్డాయి. మండలంలో 79, గోపాలపురం మండలంలో 70 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. తమ సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడీ కార్యకర్తల మండల యూనియన్ అధ్యక్షురాలు టీపీ లక్ష్మి తెలిపారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై ఆందోళన

తాళ్లపూడి: గోదావరి లంకలోని తమ పట్టా భూముల్లో కొందరు అక్రమంగా ఇసుక తవ్వకాలు జరపడంపై చిడిపి గ్రామ దళితులు అభ్యంతరం తెలిపారు. మంగళవారం వారు బల్లిపాడు ఇసుక ర్యాంపు వద్దకు చేరకుని ఆందోళన చేశారు. లారీలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు దళిత రైతులు మాట్లాడుతూ ఈ భూములు తమవని, ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని 20 రోజుల క్రితమే చెప్పినా వినకుండా తవ్వకాలను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వారి ఆందోళనతో బల్లిపాడు ర్యాంపు నుంచి ఇసుక రవాణా నిలిచిపోయింది.

న్యాయవాదుల రిలే దీక్షలు

నిడదవోలు: భూ హక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిడదవోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే దీక్షలు చేపట్టారు. ప్రజా వ్యతిరేక చట్టాన్ని వెంటనే రద్దు చేయాలంటూ వారు నినదించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ములగాల రవికుమార్, మహ్మద్ మహబూబ్, చీలి విజయకుమార్, అందూరి విశ్వనాథ్, రేలంగి వేంకటేశ్వరరావు, అకుతోట సతీష్‌కుమార్, ముప్పిడి మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నారుమడి రైతులకు కాసుల పంట

- ఇదంతా మిచాంగ్ తుపాను ప్రభావం
- దెబ్బతిన్న పొగాకు తోటల స్థానంలో కొత్తగా నాట్లు
- ఎకరం విస్తీర్ణంలోని నారు రేటు రూ.18 వేలు



దేవరపల్లి మండలం పల్లంట్లలో పొగాకు నారుమడులు

దేవరపల్లి: మిచాంగ్ తుపాను వల్ల పొగాకు నారుమడులు కట్టిన రైతులకు మేలు జరిగింది. నాటిన పొగాకు తోటలు 10 నుంచి 15 శాతం మేర వర్షాలకు దెబ్బతినడంతో తిరిగి నాట్లు వేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. దీంతో నారుకు డిమాండ్ ఏర్పడింది. తుపానుకు ముందు ఎకరం విస్తీర్ణంలో నాటడానికి అవసరమైన నారు (ఆరు వేల మొక్కలు) రూ. రెండు వేల రేటు పలికింది. అయినా నారు కొనే నాథుడు లేకపోవడంతో నారుమడులు కట్టిన రైతులు దిగాలు పడ్డారు. పెట్టుబడులు రాక అనేక మంది రైతులు నారుమడులు విడిచి పెట్టి ఇళ్లకు వెళ్లారు. నారుమడుల రైతుల్లో ఎక్కువ మంది కౌలుదారులే. మిచాంగ్ తుపాను పొగాకు నారు రైతులకు ఊపిరి పోసింది. తుపాను అనంతరం రైతుల దశ మారింది. ఎకరం విస్తీర్ణంలో నాటే నారు రూ.15 వేల నుంచి రూ.18 వేల రేటు పలకడంతో రైతుల ఇంట కాసుల పంట పండింది. రేటు లేక విడిచిపెట్టిన నారుమడులకు సస్యరక్షణ చర్యలు పట్టారు. నారుకు నీరు, ఎరువులు వేసి పెంచడం మొదలెట్టారు. ఎండిపోయిన నారుమడులు పచ్చగా కళకళలాడుతున్నాయి. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం వేలం కేంద్రాల పరిధిలోని రైతులు దేవరపల్లి, గోపాలపురం ప్రాంతాలకు వచ్చి నారు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో రైతు ఐదు నుంచి పదెకరాల్లో నాటడానికి సరిపడిన నారును కొనుగోలు చేస్తున్నారు. నారుకు డిమాండ్ ఏర్పడడంతో పలువురు కౌలు రైతులు భూములను అధిక ధరకు కౌలుకు తీసుకుని నారుమడులు కట్టి విత్తనాలు వేస్తున్నారు. కిలో విత్తనాలు రూ.20 వేలకు కొనుగోలు చేస్తున్నారు. నూటు నారు(ట్రేలలో నాటడానికి) ఆరు వేల మొక్కలు రూ.4 వేలు పలుకుతున్నట్టు రైతులు తెలిపారు. తుపానుకు దెబ్బతిన్న తోటలను రైతులు దున్ని వేసి మరలా నాట్లు వేస్తున్నారు. కొంతమంది రైతులు చనిపోయిన మొక్కలను , తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటుతున్నారు. 2021లో ఇదే విధంగా నారుకు గిరాకీ ఏర్పడింది. ఎకరం నారు రూ.17 వేలు పలకడంతో ఎకరం విస్తీర్ణంలో నారుమడులు కట్టిన రైతులకు సుమారు రూ.20 లక్షల నుంచి 25 లక్షల వరకూ ఆదాయం వచ్చింది.

హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- తాడిమళ్లలో నాలుగో రోజు గడప గడపకూ..



మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని తాడిమళ్ల గ్రామంలో మంగళవారం నాలుగో రోజు ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, సర్పంచ్ బయ్యే రాధారాణి, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికి రెడ్డి నారాయణరావు, పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మానుకొండ చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోవడంతో పాటు అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. తాడిమళ్ల గ్రామంలోని వైఎస్సార్ జగనన్న కాలనీల్లో రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పెనుగొండ కృష్ణమోహన్, సొసైటీ అధ్యక్షుడు చింతల సీతారామయ్య, పార్టీ నాయకులు కాగిత లక్ష్మయ్య, తిరుమళ్ల దుర్గారావు, కొప్పుల రామదేవుడు, నిజంపూడి వెంకటేశ్వరరావు, పెనుగొండ సూరిబాబు, యాదల వరప్రసాద్, కొయ్యే బాబూరావు, ముప్పిడి సూరిబాబు, బయ్యే లక్ష్మణరావు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- కుటుంబానికి రూ.10 వేల చొప్పున అందజేత



దేవరపల్లిలో ముంపు బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: ప్రభుత్వం తక్షణం స్పందించి మిచాంగ్ తుపాను, వరద బాధితులను ఆదుకుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. తుపాను ముంపు వల్ల మండలంలో గృహాలు పాక్షికంగా దెబ్బతిన్న 11 బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సాయాన్ని ఆయన మంగళవారం అందజేశారు. దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముంపు వల్ల దెబ్బతిన్న పంటలను ఉద్యాన, వ్యవసాయ శాఖలు, పొగాకు బోర్డు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం అంచనాలు రూపొందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వరి, పొగాకు, కూరగాయల పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సబ్సిడీపై విత్తనాల సరఫరాకు చర్యలు తీసుకుంటుందన్నారు. తుపాను, వరదల వల్ల నియోజకవర్గంలో 314 కుటుంబాలకు నష్టం జరిగిందన్నారు. వాటిలో 49 గృహాలు పాక్షికంగా దెబ్బతినగా, 265 గృహాల్లోకి వరదనీరు చేరి కొంతమేర నష్టం వాటిల్లిందన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న గృహాల వారికి ప్రభుత్వం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం విడుదల చేసిందని చెప్పారు. 265 కుటుంబాలకు నిత్యావసరాలైన 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో ఉల్లిపాయలు, లీటరు వంట నూనె చొప్పున అందజేసినట్టు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, తహసీల్దార్ ఎం.రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, గుత్తికొండ అచ్యుతరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లజర్లలో..

నల్లజర్ల: తుపాను, భారీ వర్షాలకు నీట మునిగిన, దెబ్బతిన్న గృహాల బాధితులకు మంగళవారం నల్లజర్లలో ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పడిపోయిన 13 గృహాలకు రూ.10 వేల చొప్పున, ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న 60 కుటుంబాలకు రూ.2,500 చొప్పున ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిశోర్‌కుమార్, సర్పంచ్ పల్లి జ్యోతి, ఉప సర్పంచ్ రాయుడు విజయకుమార్, వైస్ ఎంపీపీ ఆరుగొల్లు మణి, సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, నీరుకొండ జయకృష్ణ, కండెపు రామకృష్ణ పాల్గొన్నారు.

బస్సు యాత్రకు తరలి రండి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు విజ్ఞప్తి
- వైఎస్సార్ సీపీ శ్రేణులతో సమావేశాలు



అచ్చన్నపాలెంలో పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నల్లజర్ల: గోపాలపురం నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 17న దేవరపల్లిలోని మూడు రోడ్ల కూడలిలో నిర్వహించే వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వైఎస్సార్ సీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. బస్సు యాత్ర సన్నాహకాల్లో భాగంగా నల్లజర్ల మండలంలోని అచ్చన్నపాలెంలోని కాకర్ల గంగరాజు కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పార్టీ శ్రేణులు హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ పాలనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. నవరత్న పథకాల్లో దాదాపు 60,70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే లబ్ధి పొందారన్నారు. మంత్రి పదవులతో పాటు నామినేటెడ్ పదవుల్లోనూ ఈ వర్గాలకు అధిక ప్రాధాన్యం దక్కిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో దేవరపల్లిలో ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించే బహిరంగ సభకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ), నల్లజర్ల, పోతవరం సొసైటీల అధ్యక్షులు కారుమంచి రమేష్, పెండ్యాల హరేరామకృష్ణ, వైస్ ఎంపీపీలు అచ్యుత శివాజీ, ఆరుగొల్లు మణి, బంక అప్పారావు, ముప్పిడి వెంకటరత్నం, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, కఠారి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో..

గోపాలపురం: సామాజిక సాధికార బస్సుయాత్రను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కోరారు. గోపాలపురం ఏఎంసీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆయన మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. బస్సు యాత్రలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు, ఎస్కే వల్లీ, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, కూసం రామమోహన్‌రెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ చొరవతో లంక రైతులకు మేలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- కానూరు అగ్రహారంలో 69 మంది రైతులకు లీజు పట్టాల పంపిణీ



పట్టాలు పొందిన లంక రైతులతో నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేత నిర్ణయంతో గోదావరి లంకల్లోని సి క్లాస్ భూముల సాగుదారులకు మేలు జరిగిందని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని కానూరు అగ్రహారం గ్రామంలోని 69 మంది లంక రైతులకు 21.89 ఎకరాలను ఐదేళ్ల పాటు సాగు చేసుకునేందుకు వీలుగా లీజు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కానూరు అగ్రహారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం లంక రైతులకు పట్టాలు ఇవ్వకుండా పదేళ్ల పాటు ఇబ్బందులకు గురి చేసిందన్నారు. లంక రైతులకు గత ప్రభుత్వాలు కేవలం ఏడాది కాలానికే లీజు హక్కులు ఇస్తే తమ ప్రభుత్వం ఐదేళ్ల పాటు సాగు చేసుకునేలా పట్టాల ఇచ్చిందన్నారు. మండలంలోని కాకరపర్రులో 199 మంది, కానూరులో 63 మంది, ముక్కామలలో 234 మంది, మల్లేశ్వరంలో 71 మంది లంక రైతులకు గోదావరి లంకల్లోని సి క్లాస్ భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందన్నారు. అనంతరం కానూరు అగ్రహారం గ్రామస్తులు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎసార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ల సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ దాసం వెంకన్న, ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు విశేష స్పందన

నిడదవోలు: స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని డిపో మేనేజర్ శ్రీరామ్‌కుమార్ తెలిపారు. వివిధ ప్రాంతాల ప్రయాణికులు సమస్యలను ఫోన్ ద్వారా తనకు తెలియజేశారన్నారు. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నిడదవోలు ఆర్టీసీ డిపో నుంచి మండలంలోని పెండ్యాలకు, కొవ్వూరు మండలం మద్దూరుకు బస్ సర్వీసులు నడపాలని కోరారు. చంద్రవరం, మల్లవరం, కొవ్వూరు మీదుగా బస్ నడపాలని పలువురు డీఎం దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి డిపో మేనేజర్ బదులిస్తూ గతంలో బస్ సర్వీస్ నడిపేవారమని, ఆదాయం లేకపోవడంతో నిలిపివేశామన్నారు. నిడదవోలు ఆర్టీసీ డిపో నుంచి తణుకు, అమలాపురం, కాకినాడ ప్రాంతాలకు బస్ సర్వీసులు నడపాలని పలువురు కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

డ్యూటీ వేళలను నిర్ణయించాలి

పెరవలి: సచివాలయ ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా నిర్ణీత డ్యూటీ వేళలను కేటాయించాలని సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు (జూనియర్ లైన్‌మన్‌లు) విజ్ఞప్తి చేశారు. కచ్చితమైన పనివేళలను నిర్ణయించక పోవడం వల్ల 24 గంటలూ డ్యూటీలు చేయాల్సి వస్తోందని వారు ఆరోపించారు. విద్యుత్ శాఖ అధికారులు తమను బానిసల కంటే హీనంగా చూస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 26 నుంచి సచివాలయాలు కేంద్రంగా తాము కూడా విధులు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఎనర్జీ అసిస్టెంట్లు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికీ, తమకూ సమాన వేతనాలే చెల్లిస్తున్నప్పటికీ వారికి పని వేళలు నిర్ణయించి, తమకు నిర్ణయించక పోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.

గణపతి సెంటర్ విస్తరణ పనులకు శ్రీకారం



మార్కింగ్ పనులను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ ఆదినారాయణ, ఇంజినీరింగ్ అధికారులు

నిడదవోలు: పట్టణంలోని గణపతి జంక్షన్ అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఇక్కడి మున్సిపల్ స్థలాల ఆక్రమణల తొలగింపు పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. దాంతో మున్సిపల్, రుడా, పీఎంయూ అధికారులతో కలసి మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ ఇక్కడ చేపట్టబోయే విస్తరణ పనులను పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా ప్రధాన రహదారిని ఒక వైపు మూసివేసి వేగంగా, నాణ్యంగా విస్తరణ పనులను పూర్తి చేపట్టాలని ఇంజినీరింగ్, రుడా అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పాటి మీద సెంటర్ నుంచి గణపతి సెంటర్ వరకూ నాలుగు లేన్ల రోడ్డు విస్తరణతో పాటు గణపతి సెంటర్ విస్తరణ పనులను రూ.4.5 కోట్ల వ్యయంతో చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సెంటర్లో చేపట్టే పనుల కోసం రుడా ఆర్కిటెక్, ఇంజినీరింగ్ అధికారులు రూపొందించిన మ్యాప్ ఆధారంగా మార్కింగ్ వేశారు. ఇక్కడ రోడ్డు విస్తరణతో పాటు మంచినీటి పైప్ లైన్, డ్రైనేజీ, వాటర్ ఫౌంటేన్, పార్కు, బస్ షెల్టర్ నిర్మిస్తారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణశాఖ అధ్యక్షుడు గాజుల రంగారావు, కౌన్సిలర్ పువ్వల రతీదేవి, రుడా పీఎంయూ అధికారులు నిరంజన్, వినోద్, పబ్లిక్ హెల్త్ డీఈ సత్యనారాయణ, ఏఈ గోపాలనాయుడు, మున్సిపల్ డీఈ మాధవి, ఏఈ హేమంత్‌కమల్ తదితరులు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో వన సమారాధన



వేగేశ్వరపురంలో అన్నసమారాధన సందడి

తాళ్లపూడి: గోదారి తీరాన ఆహ్లాదకర వాతావరణంలో కులమతాలకు అతీతంగా కార్తిక వన సమారాధన నిర్వహించారు. వేగేశ్వరపురంలోని గోదావరి గట్టు కింద ఇటీవలే పునః ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం వన సమారాధన జరిగింది. సంకాబత్తుల వంశస్తుల ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతల సహకారంతో ఏటా కార్తిక అన్న సమారాధన నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు ఐదు వేల మంది అన్నసమారాధనకు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభశెట్టి శ్రీనివాస్, కుంటముక్కల కేశవనారాయణ, తిరుమలశెట్టి అన్నవరం, యాళ్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు. తాళ్లపూడిలోని పుష్కర్ ఘాట్ శివాలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధనకు సుమారు రెండు వేల మంది హాజరయ్యారు.

ఎంపీడీఓ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ మృతి



వెంకటేశ్వరరావు

నల్లజర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మల్లిపూడి వెంకటేశ్వరరావు (55) సోమవారం అర్ధరాత్రి తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందారు. కొన్నాళ్లుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మరణ వార్త తెలియగానే ఎంపీడీఓ రాజశేఖరం, ఈఓపీఆర్డీ సింహాద్రి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ పెదతాడేపల్లిలోని ఆయన గృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నల్లజర్ల నాయకుడు మద్దిపాటి ప్రసాద్ వెంకటేశ్వరరావు మృతికి సంతాపం తెలిపారు.

భీమోలు పట్టాదారులకు అండగా ఉంటాం



గోపాలపురంలో భీమోలు పట్టాదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి, పరిశీలకుడు జీవీ

గోపాలపురం: మండలంలోని భీమోలు గ్రామ పట్టాదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు హామీ ఇచ్చారు. గత పాలకుల తప్పులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆ గ్రామ పట్టాదారులు చేపట్టిన నిరసన దీక్షకు మంగళవారం ఆయన మద్దతు తెలిపారు. గత పదేళ్లుగా భీమోలు భూముల విషయంలో పట్టాదారులకు అండగా ఉన్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ గ్రామంలోని భూ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ), నాయకులు ఎస్కే వల్లీ, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సాలి వేణు, కొడవటి బుజ్జిబాబు, కాకులపాటి శ్రీను పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు

చాగల్లు: స్థానిక ప్రధాన సెంటర్ సమీపంలో మంగళవారం లారీ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఐ.పంగిడి నుంచి వస్తున్న లారీ మరో వాహనాన్ని తప్పించబోయి బైక్‌పై వెళుతున్న ఇద్దరిని ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన వారిద్దరినీ వైద్యం కోసం హాస్పిటల్‌కు తరలించారు. క్షతగాత్రులు అమలాపురానికి చెందినవారని తెలిసింది. ఈ ఘటనపై చాగల్లు పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

సందడిగా వై ఏపీ నీడ్స్ జగన్



వాదాలకుంటలో డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

నల్లజర్ల: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పలు ప్రాంతాల్లో సందడిగా సాగుతోంది. మండలంలోని తెలికిచెర్ల–2 సచివాలయం వద్ద సర్పంచ్ బండి చిట్టి, ఉప సర్పంచ్ నక్కా పండు ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ జిల్లా కన్వీనర్ కారుమంచి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రూ.25 కోట్లతో జరిగిన అభివృద్ధి పనుల డిస్ ప్లే బోర్డును రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వారు వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో జేఏఎస్ మండల కన్వీనర్ కఠారి రాజ్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుంచే విష్ణుమూర్తి, మిద్దే పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: విజ్జేశ్వరం పంచాయతీ పరిధిలో రూ.12.77 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.7.37 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన సమాచార బోర్డులను వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ తిక్కా శ్రీను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను పల్లారావు ఎగుర వేసి, సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీ శ్రేణులందరూ తటస్థ ఓటర్లతో సమావేశం నిర్వహించారు. సహపంక్తి భోజనం చేసి పల్లె నిద్ర చేశారు. సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి, ఉప సర్పంచ్ వంకా దుర్గా, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాపకాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: చిన్నాయగూడెం గ్రామ సచివాలయం–1 వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కేవీకే దుర్గారావు గ్రామంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును సచివాలయం వద్ద ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ ఆవిష్కరించారు. గ్రామంలోని పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి పల్లెనిద్ర చేశారు. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేడిబోయిన గంగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు మరపట్ల నాగమణి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు అస్మత్ ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.



అన్నదేవరపేటలో సమాచార పట్టికను ఆవిష్కరిస్తున్న నాయకులు

గోపాలపురం: మండలంలోని వాదాలకుంటలో సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, పార్టీ మండల శాఖ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, జొన్నకూటి మోహన్, కార్యదర్శి సీహెచ్ చిన వెంకాయమ్మ పాల్గొన్నారు.

తాళ్లపూడి: అన్నదేవరపేట సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్‌పోశిన శ్రీలేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును, వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. సర్పంచ్ ఎలిపే సుధారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు పోశిన శ్రీకృష్ణదేవరాయలు, నాయకులు తోట రామకృష్ణ, నాని, పిట్టా శ్రీనివాస్, నూతంగి సురేష్, గృహ సారథులు పాల్గొన్నారు.